

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 213 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 29, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# డేటా ప్రొటెక్షన్ యాక్ట్ చట్ట విరుద్ధం

## ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జర్నలిస్టు సంఘాలు కేంద్రానికి లేఖ

### డాక్టర్, బరిగెల శివ
### జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం జర్నలిస్టుల మౌలిక కర్తవ్య నిర్వహణకు విఘాతం కలిగించేదిగా ఉందంటూ తక్షణమే ఆ చట్టాన్ని సమీక్షించాలని,ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో పాటు మరో 21 ప్రెస్ సంస్థల సంఘాలు,వెయ్యికి పైగా జర్నలిస్టులు,ఫొటో జర్నలిస్టులతో కలిసి కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార ప్రసారమంత్రి అశ్వని వైష్ణవ్‌ను కోరారు. ఈ సంస్థలు సంయుక్తంగా రాసిన లేఖలో అన్ని రకాల విభాగాల్లోనూ జర్నలిస్టులను ఆ చట్టం పరిధిలోకి తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. తాజా చట్టంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వివిధ నిర్వచనాలను సమగ్రంగా అధ్యయనం చేయడంతో పాటు న్యాయ నిపుణులు,వ్యక్తిగత గోప్యత చట్ట నిపుణులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మిగిలిన జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వానికి ఈ లేఖ రాశారు. ఈ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఆ) (జీ)లను సమాధి చేయటంతో పాటు దేశంలో జర్నలిస్టులకు తమ వృత్తిని ఎటువంటి భయాందోళనలు లేకుండా అనుసరించే వీలు లేకుండా ఈ నూతన చట్టం నియంత్రిస్తోందని ప్రెస్ కౌన్సిల్ తన విజ్ఞప్తిలో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ బిల్లు రూపొందించే దశలో చట్టం పరిధిలోకి జర్నలిస్టు వృత్తిని చేర్చలేదని, కానీ ఇప్పుడు చట్టం ఆమోదం పొందిన తర్వాత జర్నలిస్టులను కూడా ఈ చట్టం పరిధిలోకి తేవడం విస్మయం కలిగించే అంశమని ప్రెస్ కౌన్సిల్ వివిధ రాష్ట్రాలలో ఉన్న 21 ప్రెస్ సంఘాలు సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గౌతమ్ లహరి, సెక్రటరీ జనరల్ నీరజ్ ఠాకూర్ ఈ విజ్ఞప్తిని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ధీరేంద్ర ఓజాకు అందజేశారు.అశ్వని వైష్ణవ్ ఆదేశాల మేరకు ఓజా ఈ విజ్ఞప్తిని అందుకున్నారు. "పీఐబీ డైరెక్టర్ జనరల్ ద్వారా జూన్ 25న మెమొరాండం అందజేశాము. వివరాలు తెలుసుకునేందుకు మంత్రి సమయం కోరాము. మేము ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని మంత్రి కార్యాలయానికి పంపించామని డైరెక్టర్ జనరల్ ధ్రువీకరించారు. మంత్రితో సమావేశం అయ్యేందుకు సరైన సమయం చూసుకొని ఖరారు చేస్తామని డైరెక్ట్ జనరల్ హామీ ఇచ్చారు. ఆయన సమాధానం కోసం చూస్తున్నాము. వృత్తపరమైన జర్నలిస్టులో కార్యకలాపాలను చట్టం పరిధి నుంచి మినహాయించే విషయంలో పత్రికా రంగా నిపుణుల వాదనలను మంత్రి అర్థం చేసుకుంటారని భావిస్తున్నాం. మీడియా మిత్రులలో నెలకొన్న ఆందోళనను తొలగించేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాము" అని లహరి తెలిపారు. 2025 మేలో సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పిలుపునిచ్చింది. 2023 చట్టంలో కీలకమైన మార్పుల సవరణల కోసం మీడియా మిత్రులందరూ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించే విజ్ఞాపన పత్రంపై సంతకం చేయాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అప్పట్లో కోరింది. ఈ చట్టం అమలు పేరుతో వృత్తిపరమైన జర్నలిస్టుల రోజువారి పనికి భగ్నం ఏర్పడకోడదని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పేర్కొన్నది.



## 2029లో నియోజకవర్గాల పునర్విభజన

జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే

పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది

కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



## తెలంగాణ భవన్‌కు భారీగా పోలీసులు.. ఉద్రిక్తత

హైదరాబాద్, జై భీమ్ :

బంజారా హిల్స్ లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన తెలంగాణ భవన్ వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొంతమంది పోలీసులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు యత్నించగా.. అక్కడే ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు అడ్డుకున్నారు. పార్టీ కార్యాలయంలోకి పోలీసులకు అనుమతి లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు, పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, లీగల్ సెల్, కార్యకర్తలు అడ్డుకోవడంతో.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీల కార్యాలయంకు సెర్చ్ వారంట్ లేకుండా లోపలికి ఎలా వస్తారని పోలీసులను ప్రశ్నించారు. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.




## తాటికాయ గ్రామంలో అమానవీయం

మహిళను వివస్త్రను చేసి చిత్రహింసలు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనతో పోలీసుల విచారణ


వివరాలు 2లో


## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు

జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్




## మెదక్ జిల్లా కోర్టు భవనం పైనుంచి దూకిన కుటుంబం.. ఒకరి మృతి

కోర్టు భవనం పైకి వెళ్లిన దంపతులు, ఇద్దరు కుమార్తెలు

భవనం పైనుంచి దూకిన కుటుంబ సభ్యులు

భార్య మృతి, మిగతా వారికి తీవ్రగాయాలు

చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు


వివరాలు 2లో





జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

**జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే**
**పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది**
**కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం**
**పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,జూన్28(జై భీమ్ న్యూస్):

2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పీవీకి ఘన నివాళి

**పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి**
**ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్**
**నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు**

హైదరాబాద్,జూన్28(జై భీమ్ న్యూస్):

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.





# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

**ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు**
**జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్**

గద్వాల,జూన్28(జై భీమ్ న్యూస్):

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు.




**రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్గి÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# తాటికాయ గ్రామంలో అమానవీయం

**మహిళను వివస్త్రను చేసి చిత్రహింసలు**
**ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనతో పోలీసుల విచారణ**

హనుమకొండ,జూన్28(జై భీమ్ న్యూస్):

జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను వివస్త్రను చేసి చిత్రవధ చేసిన ఘటన వెలుగు చూసింది. ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఈ దారుణం జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓ మహిళను ఇనుప గ్రిల్స్ కట్టి, వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి చిత్రవధకు గురి చేశారు. తప్పు చేశామని క్షమించాలని వేడుకున్నా కూడా వినకుండా దాడి చేశారు. ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. తాటికాయల గ్రామానికి చెందిన యువతితో మునుగు మండలం బోలోలుపల్లికి చెందిన రాజుకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. అయితే ఇటీవల కాలంలో రాజు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. పదిరోజుల క్రితం ఇద్దరు కలిసి గ్రామం నుంచి పారిపోయారు. వీరిద్దరి కోసం గాలించిన రాజు కుటుంబసభ్యులు ఎట్టకేలకు వారిని వెతికి పట్టుకుని తాటికాయల గ్రామానికి తీసుకొచ్చారు. ఆపై మహిళ పట్ల అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. ఆమెను ఇనుప గ్రిల్స్‌కు కట్టి వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి దారుణంగా చిత్రవధ చేశారు. తరువాత ఇద్దరికీ గుండు గీయించారు. ఐదు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన నేడు వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన అనంతరం రాజు, మహిళ కనిపించకుండా పోయారు. మహిళపై దాడి దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో ధర్మసాగర్ పోలీసులు తాటికాయల గ్రామానికి చేరుకుని దాడిలో పాల్గొన్న కుటుంబసభ్యుల వివరాలను సేకరించారు. మహిళను చిత్ర హింసలకు గురిచేసిన కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే కనిపించకుండా పోయిన రాజు, మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## నా కూతురు చావుకు అతనే కారణం..

**యాంకర్ స్వేచ్ఛ తండ్రి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ప్రముఖ టీవీ న్యూస్ యాంకర్, జర్నలిస్టు స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళు ్లగా విబేధాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి. పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు. నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని స్వేచ్ఛ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.

## మెదక్ జిల్లా కోర్టు భవనం పైనుంచి దూకిన కుటుంబం.. ఒకరి మృతి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. మెదక్ జిల్లా కోర్టు భవనం పైనుంచి దూకి ఒక కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. శనివారం జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, దంపతులు తమ ఇద్దరు కుమార్తెలతో కలిసి కోర్టు భవనం పైకి చేరుకొని, అక్కడి నుంచి కిందకు దూకి ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ దుర్ఘటనలో భార్య మృతి చెందగా, భర్త మరియు ఇద్దరు కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితులను దౌలతాబాద్ గ్రామ వాసులుగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న దర్యాప్తు ప్రారంభించారు.

## బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

హైదరాబాద్,జూన్28(జై భీమ్ న్యూస్):

పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్' ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను సృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు. 'మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.

# సంపాదకీయం

## బనకచర్ల...మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్ధాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్ధతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కాంట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు. కేంద్రం తనకు అనుకూలంగా ఉందని చంద్రబాబు అతి విశ్వాసానికి పోరాదు.

## జన్మతః పౌరసత్వం ఇక అందని ద్రాక్ష

వాషింగ్టన్,జూన్28(జై భీమ్ న్యూస్): జన్మతః అమెరికా పౌరసత్వ హక్కు వివాదంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పంతం నెగ్గనుంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడికి ఉండే అధికారాలను దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విషయంలో ట్రంప్ అధికారాల నిలిపివేతకు దిగువ న్యాయస్థానాల జడ్జిల తీర్పును సుప్రీంకోర్టు పరిమితం చేసింది. అమెరికాలో జన్మించే నవజాత శిశువులకు స్వతహసిద్ధంగా తక్షణం అమెరికా పౌరసత్వం కల్పించే విధానం ఇప్పటివరకూ అమలులో ఉంది. అయితే ఇది కుదరదని ట్రంప్ తమ రెండోసారి అధికార ఆరంభంలోనే ఆంక్షలకుదిగారు. దీనిపై మూడు రాష్ట్రాలు కోర్టుకువెళ్లాయి. అక్కడ ట్రంప్ అధికారాలకు బ్రేక్ పడింది. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు 6:3 తీర్పుతో దిగువ కోర్టుల ఆంక్షలను పరిమితం చేసింది. అధికారిక నిర్ణయాల అమలు విషయాల పరిశీలన తరువాత ఈ జడ్జిల తీర్పును పరిమితం చేశారు ఇంజెక్షన్‌లను నిలిపివేయాలనే ట్రంప్ అధికార యంత్రాంగ అభ్యర్థనను ఆమోదించింది. ఈ పరిణామంతో ఇకపై ఆయా రాష్ట్రాలలో కూడా జన్మతః పౌరసత్వ హక్కు సంపూర్తి అమలు సాధ్యం కాదు. పలు ఇతర అంశాల పరిధిలోనే నదజాత శిశువులకు

# మాదిగల ఆది ధర్మం మాదిగల జెండా ఆవిష్కరణ





**శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరశ్రీ**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

మాదిగల జెండా అనగానే దాని రూపం "రంగు" గూర్చి మనలో ఆలోచన రేకెత్తుతుంది.జెండా ఒక సమూహము యొక్క గుర్తింపును తెలియపరుస్తుంది. ఆ జెండాను విజయానికి చిహ్నంగా వేడుకలు జరుపుకుంటారు.జెండా యొక్క "రంగు"మనిషి యొక్క మానసిక వికాసానికి,సామరస్యానికి గుర్తింపు.సృష్టి ధర్మం రక్షించుటకు జాంబవంతుడు ప్రకృతిలోని మొదటి రంగును "అవిష్కరణ" చేయడము విశ్వములో ఆనందం విరజిల్లింది.ఆ జెండా రంగు "లెదర్" (బ్రౌన్)గా చెప్పబడింది. ఆ రంగు 'భూమి' కూడ కలిగియున్నది. ప్రకృతిలో విత్తనం మొలకెత్తినప్పుడు మొక్క రెండు ఆకులతో భూమి నుండి ప్రకృతిలోకి వస్తుంది. ఆ ఆకుల రంగు లేత లెదర్ రంగు నుండి గ్రీన్ గా మారుతుంది. గ్రీష్మ ఋతువులో ఆకు రాలినప్పుడు చూస్తే అది ముదురు లెదర్ రంగులో ఉంటుంది. వృక్షముల ఆకుల రంగు కూడా లెదర్ రంగులో మనకు దర్శనమిస్తుంటుంది. జాంబవంతుడు అది ధర్మం కలిగియుండి పురాణాలలో చక్రవర్తులకు,రాజులకు రాజ్యం యొక్క గుర్తింపుకు రంగు రంగుల జెండాలను ఎగురవేస్తూ ప్రదర్శిస్తుంటారు. బ్రౌన్,ఎరుపు,పసుపు, ఆకుపచ్చ,నీలిరంగు,తెలుపు, సలుపు రంగులు గల జెండాలు ఎగురవేస్తుంటారు.ధర్మం యొక్క పవిత్రతను తెలుపుటకు కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగంలో బ్రౌన్ రంగు జెండాను విజయానికి, శుభాలకు,అభివృద్ధికి గుర్తుగా ఎగురవేయడం జరిగింది. ముదురు తోలు (లెదర్) రంగు జెండాను జాంబవంతుడు శిష్యుడైన "హన్మంతునికి" ఆ జెండాను అంకితము చేస్తాడు. ఆ జెండాపై "కపిరాజు"ను ముద్రించి దానిని విజయానికి, ధర్మానికి నిదర్శంగా కలియుగంలో పేర్కొంటారు. నవీన కాలంలో "నాసా", "ఇస్రో" అనేక క్షిపణులను అంతరిక్షము పైకి పంపించి అక్కడి గ్రహాల ఉనికిని "చాయాచిత్రాల" రూపంలో ఉన్న పోటోలను "అంతర్జాలం" (ఇంటర్నెట్) లో చూపిస్తున్న చిత్రపటాలు "బ్రౌన్" (తోలు) రంగులో ఉంటుంది. శ్రీశ్రీశ్రీ సంత్ గురు రవిదాస్ గారు ధరించిన కందువ రంగు కూడా ముదురు రంగు తోలు ఆకారంలో కనిపిస్తుంది.శ్రీశ్రీశ్రీ కక్కయ్య మాదిగ ధరించిన దుస్తులు కూడా ముదురు రంగు తోలు కలర్లు కలిగియున్నాయి. శ్రీశ్రీశ్రీ గురువు ఇద్దయ్య మాదిగ ధరించిన రంగు బట్టలు కూడా తోలు రంగులో ఉన్నాయి. దివ్యదృష్టి కలిగియున్న మహానీయులు ధరించిన బట్టలు,కండువాలు లెదర్ రంగు కావున మనం ముదురు రంగు లెదర్ను జెండాగా ఏర్పరుచుకోవాలి. మాదిగల ఆచార సంప్రదాయంగా చెప్పబడుతున్న వృత్తులన్నీ తోలుతో చేయు వస్తువులు: దందోరా డప్పు, తోలు చెప్పులు, మోట బొక్కెన తొండము, నీటిని ఎత్తి పోసే "తోలు గూడలు, "తోలుతో ఎడ్లబండి బాడి జోల్లు, తోలుతో తిత్తులు (నీటి విలువ చేసే సంచులు) లేదర్ వర్పులు, సంక సంచులు, బెల్టులు మరియు ఇతర వస్తువులు అనేకము ఆది నుండి వస్తున్న లెదర్ తో మానవ జాతికి నిత్యము ఉపయోగపడు వస్తువులు లెదర్ నుండి ఉత్పత్తి చేయబడుతుంటాయి. ఆ తోలు రంగే మాదిగల జెండా రంగు. దీనిని మాదిగల విజయానికి శక్తికి మాదిగల ఐక్యతకు గుర్తుగా ప్రతి గ్రామములో జాంబవంతునితో కూడిన జెండాను ఎగుర వేయాలి. జెండా రంగు గదతో ఉన్న జాంబవంతుడు మన పోరాటానికి, రాజకీయ ఎదుగుదలకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంటుంది.ఈ జెండా రంగు ప్రకృతి అందించినది కాబట్టి శుభాశుభాలకు "చిహ్నం". అందుకు మనం అందరం ఆధి ధర్మ రక్షణ కోసం జాంబవంతున్ని నిరంతరం అంతర్ముఖంగా స్మరిస్తూ (స్మృతి కలిగి) నూతన కార్యాలు ప్రారంభించాలి. మాదిగలందరిని మన సాంప్రదాయాలను, సంస్కృతులను ఆచరించుటకు అందరిని "అది ధర్మం"ను ఆచరిస్తూ మన శక్తియుక్తులను చైతన్యం చేయాలి. అందుకు మనం మన జెండాను ఎత్తుతూ లోకమంత చాటి చెప్పాలి. నూతన జెండాను. ఆవిష్కరిస్తూ, అందరిని ఆహ్వానం చేసి క్రమశిక్షణ కలిగిన మాదిగ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలి. జాంబవ కుటుంబ నిర్మాణానికై రా! కదిలిరా !! కలిసి రా మాదిగ !!!కృతజ్ఞతలతో ప్రొ ఏకు తిరుపతి ఆదిపురుష సమాజం ప్రచార ప్రధాన ధర్మకర్త :9030051795 ఈ కార్యక్రమం లో నల్ల సూర్యప్రకాష్,ప్రొ.ఏకు తిరుపతి,బోసుపెల్లి ప్రతాప్,అచ్చల పీఠాధిపతి రాగాల నాగేశ్వర్రావు గండి కృష్ణ,రుద్రవరం లింగస్వామి, వశపాక నర్సింహా నల్ల,నర్సింహా డా,పిడుగు మంజుల,రవీంద్రనాథ్,తదితరులు పాలొగొన్నారు.

# 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి

**హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ కలెక్టర్ల సంఘం**
**సీఎం,రెవెన్యూ మంత్రి,ఇతర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన వి.లచ్చిరెడ్డి**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

రెవెన్యూ చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్స్(అదనపు కలెక్టర్లు)గా నియామకాన్ని చేపట్టిందని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి,కె.రామకృష్ణ తెలిపారు.33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ శనివారం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి,ఇతర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టునే చివరిదిగా ఉండేదని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి, రామకృష్ణ తెలిపారు.ఇదే విషయమై డిప్యూటీ కలెక్టర్ల సంఘంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి



దానిని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్(అదనపు కలెక్టర్)గా 33 పోస్టులను సాధించామ న్నారు. రెవెన్యూ చరిత్రలోనే తొలిసారిగా 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. ఇది రెవెన్యూ చరిత్రలో నిలిచి పోయే అంశంగా పేర్కొన్నారు.

# 12 ఏళ్ల తరువాత పేదోళ్ల కలల సౌధంకీ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

**ఇదిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ అన్న నేతలకు నేటి ప్రజా పాలన చెంప పెట్టు**
**వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుంది౹౹**
**కాజీపేట సెంటర్ లైటింగ్ తో నూతన శోభ సంతరించుకుంది**
**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



జై భీమ్ న్యూస్ (కాజీపేట)

పేదలకు కలల సౌధం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని,నాడు కాంగ్రెస్ ని విమర్శించిన నేతలే నేటి ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చెంప పెట్టు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు 63 వ డివిజన్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులని ప్రారంభించారు. కాజీపేట 62,63 వ డివిజన్ పరిధిలోని కాజీపేట నుంచి సోమిడి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఇదే నిజమైన అభివృద్ధి ప్రజల పాలన అని గత 12 ఏళ్లుగా నియోజవర్గంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు.ఇదిరమ్మ ఇళ్ల ప్రక్రియ లో లబ్ధిదారుల మొహాల్లో సంతోషం చూస్తుంటే నిజమైన రాజకీయ తృప్తి కలుగుతుంది అని అన్నారు.ఈ ఆనందంలో నాకు కనిపించిన చాలా సంతోషం కలిగిస్తుంది.నియోజవర్గంలో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్తుంటే ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు.నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని ఇంకా అర్హులు ఉంటే మరిన్ని మంజూరు చేస్తానని తెలిపారు.ఇండ్ల విషయంలో అనర్హులను ప్రోత్సహించిన సహించేది లేదన్నారు.ఇంకా అర్హులైన వారు ఉంటే స్థానికంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులను,కార్పొరేటర్ లతో దృష్టికి తీసుకురావాలని సూచించారు.నేరుగా నా కార్యాలయం వచ్చి సంప్రదించిన అర్హులకు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ పాలన అంటూ ఎద్దేవా చేసిన నేతలకు ఈ పాలన చెంప పెట్టు లాంటిదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన బ్యాంకు ల జాతీయత,ఉపాధి హామీ పథకం,రుణమాఫీ లాంటి పథకాలను అమలు మరిచూతున్నారని మండిపడ్డారు.అప్పుడైనా ఇప్పుడైనా ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాలు లేవని గుర్తుచేశారు.పచ్చకమెర్ల వాళ్ళకి లోకమంతా పచ్చగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు.ఇళ్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న ప్రతిపక్ష నేతలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ రోజు కూడా నియోజకవర్గ అభివృద్ధి,పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించని మా ప్రభుత్వ హయాంలో నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇంటి స్థలం పూర్తి స్థాయిలో లేని వారికి కూడా సడలింపు ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఇళ్లు మంజూరు జరిగిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. అనంతరం కాజీపేట నుంచి సోమిడి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు.చీకటిలో ఉన్న ప్రాంతం వెలుగుల కాంతులతో కనువిందు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు సయ్యద్ విజశ్రీ రాజాలీ,జక్కుల రవీందర్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి,సంచు అశోక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుష్,నాయిని లక్ష్మా రెడ్డి,బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు,సంతోష్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# షీ టీమ్స్ చే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ కమీషనరేట్ సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్ పట్టణంలోని కాకతియ ఫీజియో థెరఫీ కాలేజీ లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన షీ టీమ్స్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు కాకతియ ఫీజియో థెరఫీ కళాశాల సిబ్బంది, షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ, కళాశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ ప్రీతీ శ్రీ, లెక్చరర్స్, 300 సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పీవీ సేవలు దేశానికే ఆదర్శం

**కేయూ రిజిస్ట్రార్ ప్రో వల్లూరి రామచంద్రం**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్ లో పివి నాలేజ్డ్ సెంటర్ డైరెక్టర్ గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన పివి జయంతి కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు, పివి అందించిన ఆర్థిక సంస్కరణలే ఈ రోజు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని, ఆయన జీవితం ఆదర్శనీయమని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల నుండి మొట్టమొదటి సారిగా ఈ దేశానికి ప్రధానిగా పనిచేసిన వ్యక్తి, ఈ దేశ ఆర్థిక స్థితి గతిని తన ఎల్.పి.జి సవరణల ద్వారా దేశంలో సంచలనమైన మార్పు తీసుకువచ్చారు. అనేక బాషలలో ప్రావిణ్యం పొంది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. నేటి యువత పీవీని స్ఫూర్తిగా తీసుకోని సమాజంలో రుగ్మతలను ప్రశ్నినించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డా, సంకినేని వెంకటయ్య, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ బైరి నిరంజన్, డా, సత్యనారాయణ, డా.నాగరాజ్, తెలుగు విభాగ అధిపతి మామిడి లింగయ్య, డా. ఆకుతోట శ్రీనివాస్. డా, బ్రహ్మయ్య, డా, శ్రీధర్, డా, మంద వీరాస్వామి, కళ్లేపల్లి ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలలను సంరక్షణకై అన్నిసమన్వయంతో పని చేయాలి







**అడిషనల్ డీసీపీ రవి**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

బాలలను సంరక్షించుటకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ అడిషనల్ డీసీపీ సూచించారు. జులై 1వ తారీఖు నుండి నెల రోజుల పాటు నిర్వహించబడే ఆపరేషన్ ముస్కాన్-11వ విడత కార్యక్రమంపై అదనపు డీసీపీ ఆధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. హ్యూమన్ ట్రాఫిక్ విభాగంతో పాటువరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల వివిధ ప్రభుత్వ శాఖలు అనగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ,చైల్డ్ లైన్1098 విద్యాశాఖ, కార్మిక శాఖ చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ఎన్ రవి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ భారతదేశ వ్యాప్తంగా తప్పిపోయిన పిల్లలను, భిక్షాటన చేయుచున్న పిల్లలను, నిరాదరణ కలిగిన పిల్లలకు మరి ముఖ్యంగా బాల కార్మికులను సంరక్షించే ప్రాథమిక ఉద్దేశాలతో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం వలన బాధితులైన పిల్లల్ని సంరక్షించి వారి కుటుంబాలకు అప్పగించడం జరుగుతుందని. ఈ సంవత్సరం 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జులై 1 నుంచి 31 వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తు బాలల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేగాక హాజరైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అందరం సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లాలో బాలల సమస్యలు లేని విధానంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ను తెలంగాణ రాష్ట్రంలో ముందు ఉండేలా కృషి చేయాలని సూచించారు ,వివిధ శాఖల మధ్య ఏమన్నా సమస్యలు ఉత్పన్నమైతే తప్పనిసరిగా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా 18 సంవత్సరాలలోపు పిల్లల్ని హింసించిన ,భిక్షాటన చేపించిన ,పిల్లల్ని బాల కార్మికులుగా మార్చిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించడం తో పాటు హాజరైన అన్ని శాఖల ప్రతినిధులతో ఆపరేషన్ ముస్కాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నందు హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్, ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చాణక్య, వినోద్, రజిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్స్ వరంగల్, జనగాం నుండి సుజాత, శ్రీలత, ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ సిస్టర్ సహాయ, మై ఛాయిస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను క్రాంతి ,తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేయబడిన 9 మంది పోలీసు టీంల ఇంచార్జి ఎస్ఐలు, సిబ్బంది, బాలల సంరక్షణ అధికారులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్లు, విద్యాశాఖ నుండి అధికారులు, ఎన్జీఓ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ధర్మసాగర్ మండల సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూసి చలించిపోయిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వెంటనే అక్కడి నుంచి గురుకుల సెక్రటరీతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వివరించిన ఎమ్మెల్యే**

**విద్యార్థులకు కూర్చోవడానికి ఫర్నిచర్, స్నానాలకు హాట్ వాటర్ సౌకర్యం కనిపించాలని కోరిన ఎమ్మెల్యే**

**క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందించాలి**

**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు మా దృష్టికి తీసుకురావాలి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హంటర్ రోడ్ లోని ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, కరుణపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి. ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా పరిశీలించారు. పాఠశాలలోని సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆత్మీయంగా పలకరించారు. క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పడమే కాకుండా వారిని పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చలించిపోయారు. వెంటనే అక్కడి నుంచి గురుకుల సెక్రటరీతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫర్నిచర్ లేకపోవడంతో విద్యార్థులు కింద కూర్చుంటున్నారని, హాట్ వాటర్ సౌకర్యం కల్పించాలని జులై నెల పూర్తి కల్లా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని గురుకుల సెక్రెటరీని ఎమ్మెల్యే కోరారు. హనుమకొండలోని హంటర్ రోడ్ లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను త్వరలోనే అన్ని సౌకర్యాలు ఉన్న కొత్త భవనానికి తరలించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు మా దృష్టికి తీసుకురావాలని, సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అక్కడి నుండి నేరుగా కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ లను పరిశీలించారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. వర్షాకాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలన్నారు.

# వరంగల్ ఏ. ఎస్పీగా శుభం ప్రకాష్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ డివిజన్ ఏ.ఎస్పీగా ఎన్. శుభం ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన శుభం 2024 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆరు నెలల పాటు ట్రైనీ ఐపిఎస్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వరంగల్ ఏసీపీగా పనిచేస్తున్న నందిరాం నాయక్ డిజిపి కార్యాలయంకు బదిలీ అయ్యారు.



# భూభారతి చట్టంను గ్రామంలో రైతులకు అనుకూలంగా ఎలాంటి లోసుగులు లేకుండా అమలు చేయాలి

**పెంచిన బస్ చార్జీలు, ఇతర అన్ని రకాల నిత్యవసర అధిక ధరలను నియంత్రించాలి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హన్మకొండ ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మాధవ్ గారికి వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐ (యు) పార్టీ నాయకులు. శనివారం ఎం సిపిఐ(యు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హన్మకొండ లోని ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి ఎం సిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినారని ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణను విశ్వసించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒకటి, రెండు హామీలు తప్ప మిగిలిన ఎన్నికల హామీలకు బడ్జెట్ లేదని, ఈ సంవత్సరం ఆరు నెలల కాలం గడిపినారు ప్రజాస్వామిక హక్కులపై గత పాలకులులే నిర్బంధాలు తీవ్రమయ్యాయని, గత పాలకులను ఓడించి మిమ్ములను గద్దెనెక్కించితే పరిపాలనను ప్రజా అనుకూలంగా చేయడంలో వైఫల్యం చెందినారని రాష్ట్రంలో విద్య, వైద్యం దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని సీజన్ వ్యాధులు విజరుంపన జరుగుతున్న గ్రామంలో హెల్త్ క్యాంపులు లేవని, రాష్ట్రంలో ఇప్పటికీ వందలాది గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, జాతీయ రహదారుల మినహా మిగిలిన రహదారులు (రోడ్లు)పై ప్రయాణం చేయాలంటే ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయని, రాష్ట్రంలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా తమ గుప్పెట్లోకి తీసుకొని వ్యాపారం చేస్తున్న అధికారులు నిరోధించడం లేదని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కార్యకలాపాలు, ఇతర అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా చేసే పరిస్థితి ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వటం లేదని, పేద ప్రజలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యం వలన అసలైన అలబ్ధిదారులు మోసపోతున్నారని, వయస్సు పైబడిన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు, మీరు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, కానీ బస్ చార్జీలు, రైలు చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినాయని, ఈ పరిస్థితులలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎం సిపిఐయు మండల కమిటీ తరఫున కోరుతున్నాం కావున తమరు మా యందు దయవుంచి ఈ క్రింద పేర్కొనబడిన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని ఎం సి పి ఐ యు పార్టీ మండల కమిటీ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో బాగా అయిన చేయూత పెన్షన్, ఆటో కార్మికులకు హామీ ఇచ్చిన నెలకు 12 వేల రూపాయలు, వ్యవసాయ కార్మిక సంక్షేమం కోసం సంవత్సరమునకు ఇస్తానన్న రూపాయలు 15000 రూపాయలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీ మహిళలకు నెలకు 2500 హామీ తక్షణమే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు, కళాకారులకు ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల హామీని, జర్నలిస్టులకు ఇంటి స్థలం హామీలకు తక్షణమే అమలు చేయాలి, భూభారతి చట్టంలో గ్రామంలో రైతులకు అనుకూలంగా ఎలాంటి లొసుగులు లేకుండా అమలు చేయాలి, పెంచిన బస్సు చార్జీలు ఇతర అన్ని రకాల నిత్యావసర అధిక ధరలను నియంత్రించాలి, అన్ని గ్రామాలకు పక్కా రోడ్లను నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలి, పేద ప్రజలు వేసుకున్న గుడిసెల ఇళ్ల స్థలాలకు పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి, ప్రభుత్వ భూములు పరిరక్షణకు కఠినంగా చర్యలు తీసుకోవాలని, రియల్ ఎస్టేట్ మాఫియా భారీ నుంచి ప్రభుత్వ భూములు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి, విద్య, వైద్య రంగాలను ప్రైవేట్ రంగం నుండి తొలగించి ప్రభుత్వ రంగంలోకి తీసుకొని రావాలి, ప్రజల కనీస ప్రజాస్వామిక హక్కు అయినా నిరసన హక్కుకు గ్యారెంటీ ఇచ్చి ఈ ప్రభుత్వంలో సభలు, సమావేశాలను, నిరసన కార్యక్రమాలను, అణచివేతకు గురిచేయడాన్ని తక్షణమే వీరనాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు నీల ప్రశాంతి, మడత అరుణలక్ష్మి, చీపురు ఓదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 19 మందికి జైలు శిక్ష

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 19 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భాల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని, అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత వారం రోజుల్లో ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 368 కేసులు నమోదు కాగా, ఇందులో 19 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 5లక్షల 82వేల రూపాయలు వాహనదారులపై ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 168 కేసులు నమోదు కాగా ఇందులో 06 మందికి జైలు శిక్ష పడగా, 2లక్ష 22వేల ఐదు వందల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో హన్మకొండ పరిధిలో 104 కేసులో 08మంది కి జైలు శిక్ష, 1లక్ష 09వేల రూపాయల జరిమానా, కాజీపేట పరిధిలో మొత్తం 95 కేసులు నమోదు కాగా ఇందులో ఐదుగురి కి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం 2లక్ష 50వేల ఐదు వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్కెన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.




# సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలి

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పని చేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ .సంగీత సత్యనారాయణ సూచించారు. శనివారం ఉదయం హరిత కాకతీయ హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీజనల్ వ్యాధులు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లాల వారీగా నమోదవుతున్న మలేరియా డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల వివరాలను సమీక్షించారు. వరంగల్ డి ఎం హెచ్ ఓ, సంబంధిత అధికారులు ప్రతిరోజు ఎంజీఎం ఆస్పత్రిలో నమోదవుతున్న మలేరియా, డెంగ్యూ పాజిటివ్ కేసుల వివరాలను ప్రతిరోజు ఆరు గంటలలోపు సంబంధిత జిల్లాల డిఎంహెచ్ఓ లకు అందించాలన్నారు, అలాగే జిల్లాలో గల అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో హెడ్మాస్టర్స్ తో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అందులో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా చేతుల శుభ్రత ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం, జ్వరాలు, డయేరియాలకు సంబంధించిన ప్రమాదకరమైన లక్షణముల గురించి అవగాహన కలిగించాలని, సామాజిక మాధ్యమాలలో ఈ కార్యక్రమాల గురించి ప్రచారం చేయాలన్నారు. మీడియా మరియు వాట్సప్ గ్రూపుల ద్వారా వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. సమస్యాత్మకంగా గుర్తించిన ప్రదేశాలు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి మంగళవారం ఎంపిక చేసిన ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆశలకు ఏఎన్ఎం లకు తగిన సూచనలు చేయాలని అలాగే రెఫెరల్ చేసిన వారి గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, ఫాలోఅప్ సేవలు అందించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలికల లింగ నిష్పత్తి చాలా తక్కువగా ఉందని డిఎంహెచ్వోలు బాధ్యతగా తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని , నిఘా పెంచాలని అలాగే లింగ వివక్షత పై అవగాహన కలిగించాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఎవరికైతే ఎక్స్ రే పరీక్షలు అవసరం ఉన్నాయో వారికి ఆర్.బి.ఎస్.కె వాహనం ద్వారా అందుబాటులో ఉన్న సెంటర్స్ కి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా హైరిస్క్ గ్రూపులకు చెందిన వారికి అలాగే టీబీ గుర్తించినటువంటి వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత డిఎంహెచ్వోలు సికిల్ సెల్ అనేమియా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పుట్టబోయే సంతానానికి మళ్లీ రాకుండా ఉండేలా చూడాలని, మేనరిక వివాహాలకు దూరంగా ఉండేలా అవగాహన కలిగించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య వరంగల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు ములుగు డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు, జనగామ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మల్లికార్జున్, మహబూబాబాద్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలపై ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు






**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

గౌరవ వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలోఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత-ట్రాఫిక్ నీయమాల గురించి అవగాహన సదస్సు శుభం గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (ల్యాండ్ ఓ, ట్రాఫిక్) ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటోడ్రైవర్ యూనిఫామ్ ధరించాలని, ఆటో నడపటానికి అవసరమైన పేపర్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి ఆటో నడపవద్దని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పరిమితికి మించి అధిక వేగంతో ఆటో నడపవద్దని, అధిక ప్రయాణికులతో ప్రయాణం చేయద్దని , నిర్దేశించిన ప్రదేశంలోనే ఆటోలు పార్కింగ్ చేయాలని, ఏదైనా నేర సమాచారం ఉంటే అట్టి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియపరచాలని మరియు ట్రాఫిక్ పోలీస్ కి సహకరించి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ. సత్యన్నారాయణ ఏసీపీ ట్రాఫిక్ వరంగల్, జి సీతారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమకొండ , ఎస్ఐలు కొమురెల్లి , నారాయణ, సిబ్బంది మరియ 600 వందల మంది ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని మూడవ రోజు కుల్లా మాతాగా శ్రీ భద్రకాళి అమ్మవారు



**వరంగల్ జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం కుల్లాగా, సాయంకాలం నిత్యక్లిన్నా గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. కుం లాతీతి కుల్లా భూమిని ఉద్ధరించింది కాబట్టి అమ్మవారిని కుల్లాగా పిలుస్తారు. రాక్షసుల భారినుండి వరాహమూర్తి రూపంలో నారాయణుడు భూమిని తన కోరలపైకి ఎత్తుకొని రాక్షస సంహారం చేసి ఈ భూమండలాన్ని కాపాడారు. నారాయణమూర్తిలోని ఆ వారాహి శక్తియే ఈ కుల్ల మాత. భూమండలాన్ని ఉద్ధరించి సకల సస్యాభివృద్ధి ఫలాది వృక్ష సమూహములను వృద్ధి చేసి అసురీ శక్తులనుండి సమస్త ప్రాణికోటిని రక్షించి పెంచి పోషిస్తుంది ఈ తల్లి. ఈమెను ఆరాధించిన వారికి శత్రుబాధ తొలగిపోతుంది. ఇదే ఫలితాన్ని షోడశీ క్రమంలోని నిత్యక్లిన్నా అమ్మవారు ఇతోధికంగా ఇస్తుంది.

# విద్యార్థి దత్తత గొప్ప కార్యక్రమం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కితాబు**

**జగిత్యాల,జూన్28(జై భీమ్ న్యూస్):**

పేద విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొల్లపల్లి గణేష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థుల సంక్షేమానికి విద్యార్థి దత్తత కార్యక్రమాన్ని చేపట్టారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ధర్మపురి పట్టణంలో శనివారం విద్యార్థి దత్తత కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాములు, స్థానిక ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, గాదె శ్రీనివాస్, పెండ్యాల మహేందర్, ఎంఈఓ సీతాలక్ష్మి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ఎలుకరాజు సాంబయ్య సేవలు మరువలేము

**పదవి విరమణ ఉద్యోగంలో భాగము**
**ప్రధానోపాధ్యాయులు బావుపేట**



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజుననే ఆ ఉద్యోగికి విరమణ ఎప్పుడో రాసిపెట్టి ఉంటుందని, ఉద్యోగ విరమణ ప్రభుత్వ ఉద్యోగంలో భాగమేనని భావుపేట ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్ గా 40 ఏళ్ల పాటు విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన ఎలుక రాజు సాంబయ్యను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సేవలను, ఆయన మంచితనాన్ని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసిపోయిన జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కొనియాడారు. సాంబయ్య లాంటి ఆఫీస్ సబార్డినేటర్ ఏ పాఠశాలలో చూడలేదని వారు తెలిపారు. పనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులు చాలా తక్కువ మంది ఉంటారని అందులో సాంబయ్య ముందు వరుసలో ఉంటారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు, సాంబయ్య బంధువులు పెద్ద ఎత్తున పూలమాలు, శాలువాలతో సత్కరించుకున్నారు.

# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి!

**కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ ప్రొ.రాజేందర్ సింగ్**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలను కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి. ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.బి.చంద్రమౌళి వారిని కళాశాలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కళాశాల విద్య జె.డి. ప్రొ.రాజేందర్ సింగ్ కళాశాలలో విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బందితో సమావేశమై ప్రసంగించారు. తెలంగాణలోని ప్రఖ్యాతమైన డిగ్రీ కళాశాలగా పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలకు ఘనమైన పేరున్నదనీ, బోధనలోను, వసతుల కల్పనలోను ఈ కళాశాల మినీ యునివర్సిటీ లాంటిదనీ ఈ కళాశాలకు నాలుగు స్తంభాలుగా బోధన బోధనేతర సిబ్బంది, విద్యావేత్తలు, విద్యార్థులు మరియు సమాజం ఉండటం గొప్ప విషయమని, ప్రస్తుతం కళాశాలకు ఉన్న న్యాక్ ఏ గ్రేడ్ నుండి ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించాలని సూచించారు. కళాశాల పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తంచేస్తూ ప్రిన్సిపాల్ ను అభినందించారు. తదనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలోని అన్నివిభాగాలలో విశ్వవిద్యాలయ స్థాయి ఉన్నతమైన బోధన ఉన్నదనీ, ప్రస్తుతం కళాశాలలో రెండువేల మందికి పైగా విద్యార్థులు ఉండటం కళాశాల పనితీరును సూచిస్తున్నదని అన్నారు. కళాశాలను సందర్శించిన కళాశాల విద్య జే డి ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మరియు కళాశాల విద్య సూపరింటెండెంట్లు ఖుర్షీద్, కృష్ణారెడ్డికి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ డా.రాజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు,అకడమిక్ కోఆర్డినేటర్ డా.అరుణ,వివిధ విభాగాల అధిపతులు, భోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భౌతిక దాడులు సరికావు: కెటిఆర్

**హైదరాబాద్,జూన్28(జై భీమ్ న్యూస్):**

ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని మాజీమంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అదే క్రమంలో.. అబద్ధాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే రాజకీయాలకు కూడా అస్సలు తావు ఉండకూడదని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని ఓ న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందించి ఈ మేరకు ప్రకటన చేశారు.' కానీ, నేటి రాజకీయాల్లో అన్నీ మెయిన్ స్ట్రీమ్‌కి తీసుకొచ్చారు. భారాస సోదరులు సంయమనం పాటించాలి. న్యాయ పక్రియను నమ్ముకుందాం. మీ బాధను అర్థం చేసుకోగలను. పార్టీ, నాపై మీకు ఉన్న ప్రేమను గౌరవిస్తాను. ఈ బురదజల్లే ప్రయత్నంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం' అని కేటీఆర్ తెలిపారు.

# జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహణ




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గర్భస్త పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టం(పీసీ అండ్ పి. ఎన్.డి.టి) జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం శనివారం హనుమకొండ కలెక్టర్ రేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్. ఏ. అప్పయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అడ్వైజరీ కమిటీ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య జిల్లాలో చట్టం అమలుకు తీసుకుంటున్నటువంటి చర్యలను అలాగే బాలికల నిష్పత్తి గురించి సభ్యులకు వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, ఇతర విభాగాలు లింగ వివక్షతపై అవగాహనతో పాటు పిఎన్డిటి చట్టం, ఎంటిపి చట్టం ఖచ్చితంగా అమలుకు కృషి చేయడం జరుగుతున్నదని, ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ గారి ఆదేశం ప్రకారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిభంధనలు ఉల్లగించిన వారి కి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, నిర్ణీత సమయంలో వారి తప్పులు సరిదిద్దుకోనటలయతచర్యలు తీసుకోవడం జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు , అలాగే చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ అవార్షణలు నిర్వహించే వారి గురించి తెలియజేయడానికి వాట్సప్ నెంబర్ 6300030940 కలెక్టరేట్ లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. వీరి వివరాలు రహస్యంగా ఉంచబడతాయి అన్నారు. సభ్యులు ఇచ్చిన సలహాల , మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పి ఎన్ డి టి మరియు ఎంపీపీ చట్టంపై గైనకాలజిస్టులు రేడియాలజిస్టులకు త్వరలో వర్క్ షాప్ నిర్వహించడం అలాగే పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం , ఇన్ని హాస్పిటలలో, గ్రామ పంచాయతీలలో ఇతర ముఖ్య కూడళ్లలో పోస్టర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న వేలేరు మండలంలో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి వివిధ ప్రభుత్వ విభాగాలు అలాగే ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఎంటిపి కిట్స్ అమ్ముతున్నతు వంటి మందుల షాప్ ల నిర్వహకులు అమ్ముతున్నటు వంటి వారి వివరాలు, ప్రిస్క్రిప్షన్ చేసిన డాక్టర్ వివరాలను తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య,జిఎంహెచ్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జే. రాజేశ్వరి, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ మంజుల, సభ్యులు రేవతి దేవి, డాక్టర్ ఎన్ కవిత, జిల్లా కోర్టు నుండి నాగరాజు లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈవో శ్రీమతి తాళ్లూరి లత, డాన్ బోస్కో స్వచ్ఛంధ సంస్థ పీ. శారద అవినాష్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్న కుమార్, హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి, సుప్రియ పాల్గొన్నారు.

# ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు సేవలు



**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఎస్పీ పి.శభరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ములుగు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు పోలీస్ ఔట్ పోస్ట్ ను ఓపెన్ చేయడం జరిగింది. ఇట్టి ఔట్ పోస్ట్ ను ములుగు సీఐ దారం సురేష్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ మోహన్లాల్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ములుగు మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ ఇట్టి ఔట్ పోస్ట్ నందు 24 ఐ 7 పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. అట్టి సేవలు ఉపయోగించు కోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్.హెచ్.ఓ ములుగు సిహెచ్ వెంకటేశ్వరరావు, వారి సిబ్బంది మరియు హాస్పిటల్ డాక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ సేవలు అభినందనీయం

**ప్రజల భద్రత ..పోలిసుల భాద్యత**
**వేగం వద్దు.. ప్రాణం ముద్దు**
**ప్రజల్లో ప్రశంసల వెల్లువ**
**కన్నాయిగూడెం ఎస్ఐ ఇ.వెంకటేష్**

**ములుగు జిల్లా (కన్నాయిగూడెం) జై భీమ్ న్యూస్**

ప్రజలే దేవుళ్లు అన్న భావనకు నిజమైన అర్థం ఇచ్చారు. కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్. పల్లె రహదారి పొలాల మాదిరిగా గుంతలతో నిండి ప్రమాదాలకు అడ్డాగా మారింది. రోడ్డుపక్కే ఏర్పడిన గుంతల వలన ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతుండగా, ప్రజలు అసౌకర్యానికి లోనవుతుండగా, ఎవరూ పట్టించుకోని ఈ సమస్యను పోలీసు అధికారి ఎస్సై వెంకటేష్ స్వయంగా చూశారు, పరిష్కారం వైపు అడుగులు వేశారు. తన స్వంత వ్యవస్థలో కార్మికులను సేకరించి, మట్టి, రాళ్లు సమకూర్చి, గంటల పాటు శ్రమించి రోడ్డుపక్క గుంతలను పూడ్చారు. నిత్యం ప్రజల రక్షణలో ఉండే పోలీసు అధికారి ఈ విధంగా నిత్యజీవితంలో సహాయకుడిగా మారడాన్ని గ్రామస్థులు మెచ్చుకున్నారు. సామాజిక బాధ్యతను వ్యక్తిగతంగా నెరవేర్చిన ఎస్సై వెంకటేష్ పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు ఎస్సై సేవలపై ఆనందం వ్యక్తం చేస్తూ %-% ఇలాంటి అధికారులు మన గ్రామంలో ఉండటం అదృష్టం అంటూ కొనియాడారు. అధికారులకే ఆదర్శంగా నిలుస్తున్న కన్నాయిగూడెం ఎస్సై చర్యలు అభినందనీయమని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.



# పూర్తి స్థాయి గ్రామ సమాచార సేకరణలో మడికొండ పోలీసులు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలమేరకు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా సూచనల మేరకు, కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ సారథ్యంలో స్టేషన్ పరిధిలో ఉన్న 8 గ్రామాలు 3 ఆమ్లెట్ గ్రామాలలో మడికొండ పోలీస్ కాన్స్టేబుల్ లు ప్రతి గ్రామానికి వెళ్లి ఆ గ్రామానికి సంబందించిన సమస్థ సమాచారం సేకరించడంలో భాగంగా వివిధ వర్గాల వారీగా గ్రామస్థుల జనాభ, వివిధ వృత్తులు, రాజకీయ పార్టీల వారీగా వివరాలు, ముఖ్య స్థలాలు, ప్రముఖ వ్యక్తులు, నేరస్థుల వివరాలు మొదలగు అన్నీ వివరాలు సేకరించడం జరిగింది. భవిష్యత్ లో ఏ గ్రామంలో అయినా ఏదైనా అభ్యంతరకర పరస్థితి ఎదురైనేట్లయితే దానిని సులభంగా తెలుసుకునేలా సమస్యను పరిష్కారం చేయడంలో గ్రామస్థుల సమాచారం ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక పుల్యాల ఇన్స్పెక్టర్ కిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూలీలకు రెయిన్ కోట్ కవర్స్ పంపిణి

**ములుగు జిల్లా (ఏటూర్ నాగరం) జై భీమ్ న్యూస్**

వీరాపురం గుత్తికోయ గుంపులో ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్ రాబోయే వర్షాకాలంలో రెయిన్ కోట్, కవర్స్ అవసరం ఉన్నందున వారికి దుస్తులు, రైన్ కోట్ కవర్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంతోష్ భార్గవ్, కానిస్టేబుళ్లు శోభన్, గోపి, విక్రమ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# వర్షాలపై అప్రమత్తంగా ఉండేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి

**నియోజవర్గ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలను వేగవంతం చేయాలి.**

**కాజీపేట,హనుమకొండ వరద ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ..**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,మంజూరు పై అర్హుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం..**

**సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా,వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శనివారం రోజున హనుమకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎమ్మెల్యే గారు చేర్చిన అంశాలు.. వర్షాకాల దృష్ట్యా నియోజకవర్గ పరిధిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. వరద ప్రభావిత ప్రాంతాలను ఏబీసీడీలు విభజించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలి. కాంట్రాక్టర్ లు చేపట్టిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి ఎద్దటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కావాలసిన నిధులను విడుదల చేస్తానని తెలిపారు. క్షేత్ర స్థాయి విభాగ అధికారులు రోజు ఒక గంట పనుల పురోగతిపై దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ అబూబకర్ ఎస్ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర్లు,మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ రవి కుమార్,పట్టణ ప్రణాళిక అధికారి రెడ్డికర్,ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఆర్.వి.ఎం డిఈ రవీందర్, ఆయా శాఖల ఏఈలు, మెప్మా టీఎంసీ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని విత్తనాలను కొనుగోలు చేయవద్దు

**ప్రభుత్వం ఆమోదం పొందిన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని రెండవ అదనపు న్యాయ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి హరిక సూచించారు. రాయపర్తి మండలంలోని రైతు వేదికలో నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పంట సీజన్ ప్రారంభం కాకముందే కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని వాటిని రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఆమోదం పొందిన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొన్న వాటికి రశీదులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, వరంగల్ న్యాయ సేవ అధికారిని రజనీ, వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాస రావు, రాయపర్తి ఎస్ఐ రాజేందర్, మండల వ్యవసాయ అధికారి వీరభద్రమ్ తదితర రైతులు పాల్గొన్నారు.

# లక్ష ముప్పై ఆరువేల రూపాయల విలువగల గంజాయి స్వాధీనం

**ఎస్ఐ బి చందర్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు ఆల్ఫోర్స్ స్కూల్ ముందు జాతీయ రహదారి 563 గంజాయి రవాణా చేయుచున్న వ్యక్తుల కోసం వెహికల్ చెకింగ్ చేస్తుండగా 12:30 గంటలకు ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పై గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన ఎండీ. అఫ్రోజ్ (28) తండ్రి మహమూద్ ముస్తఫా నగర్ ఖమ్మం, రాముల మహేష్(22) తండ్రి బాబురావు, ముస్తఫా నగర్ ఖమ్మం అని ఇద్దరూ వారికి తెలిసిన చందు అను వ్యక్తి నుండి 2.720 కిలోల గంజాయి కొనుగోలు చేసి వరంగల్లో అమ్ముకొనుటకు, వరంగల్ కు వెళ్తుండగా వర్ధన్నపేట శివారు ఆల్ ఫోర్స్ స్కూల్ ముందు వర్ధన్నపేట పోలీసులు పట్టుకొని వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.1,36,000/- కలదు ఇద్దరు నేరస్తులను రిమాండ్ కు తరలించారని వద్దన్నపేట ఎస్సై బి చందర్ తెలిపారు.

# వరంగల్‌లో స్తంభించిన ట్రాఫిక్..




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ఎంజీఎం సర్కిల్, అన్లిమిటెడ్ షాపింగ్ మాల్ వద్ద భారీ వాహనం టైర్ పేలడంతో రోడ్డుపైనే నిలిచిపోయిన పరిస్థితి. ఆటోనగర్ వైపు నుండి వచ్చే భారీ వాహనాలు స్తంభించిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు.

**రోడ్డుపైనే ప్రైవేట్ వాహనాల పార్కింగ్...**

ఆటోనగర్ వైపు వెళ్ళే దారిలో కాళోజీ యూనివర్సిటీ నుండి జంక్షన్ వరకు రోడ్డు మీదనే ప్రైవేట్ వాహనాలు పార్కింగ్ చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారి భారీ వాహనములు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న తీరు. పోలీసులు చొరవ తీసుకుని వాహనాల పార్కింగ్ లేకుండా చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# రాష్ట్ర కాలుష్య నియంత్రణమండలి సభ్యులుగా ప్రొఫెసర్ గాదె దయాకర్

**అధికారిక ఉత్తర్వులు వెలువరించిన ప్రభుత్వం.**

**రెండేళ్ళ పాటు పదవీ**






**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అప్పీలేట్ అథారిటీ సభ్యులుగా కేయూ కెమిస్ట్రీ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ గాదె దయాకర్ నియామితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ళ పాటు పదవీలో కొనసాగుతారు. పరిశ్రమలు నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాల్లో వాటిపై చర్యలు తీసుకునే అధికారం పీసీబీకి ఉంటుంది. ఉల్లంఘనల స్థాయి తీవ్రత ఆధారంగా సూచనలు, షరతులు, పరిశ్రమ మూసివేత వంటి చర్యలు తీసుకుంటుంది. పీసీబీ నిర్ణయాలు, ఆదేశాలపై అభ్యంతరాలుంటే అప్పిలేట్ అథారిటీని ఆశ్రయించవచ్చు. రాష్ట్ర కాలుష్య నియం త్రణ మండలి అప్పీలేట్ అథారిటీ చైర్మన్గా జస్టిస్ సాంబశివరావు నాయుడు నియామితులు కాగా సభ్యులుగా ప్రొఫెసర్ గాదె దయాకర్ను నియామించారు. ప్రొఫెసర్ గాదె దయాకర్ వరంగల్ ధర్మారంలో జన్మించారు. హనుమకొండలో స్థిరపడ్డారు. వర్సిటీలో సుదీర్ఘకాలం ప్రొఫెసర్గా విధులు నిర్వహించారు. ఎ వర్సిటీ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. వర్సిటీ అధనపు పరీక్షల నియంత్రణాధికారిగా, ప్రతిష్టాత్మకమైన సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. వర్సిటీ డెవలప్మెంట్ అధికారిగా పనిచేశారు. కెమిస్ట్రీ విభాగాధిపతిగా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అప్పీలేట్ అథారిటీగా సభ్యులుగా నియామితులయిన ప్రొఫెసర్ గాదె దయాకర్ను వర్సిటీ ప్రొఫెసర్లు, ప్రజా సంఘాల నేతలు, విద్యార్థి నేతలు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, రేవూరి ప్రకాశ్రెడ్డి, గండ్ర సత్యనారాయణలకు దయాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కాపుల కనపర్తి రైతు సేవ సహకార సంఘంలో ఎరువుల కొరత

**పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**సంగెం మండలం గవిచర్ల గ్రామంలో ఎరువుల కొరత**

**ఎరువుల కరువు రైతన్నకు ఎవుసం బరువు**

**సాగునీరు రాక ఎరువుల కొరతతో అప్పుల పాలవుతున్న రైతన్న**

**మార్పు మార్పు అని మోసపోయాము ఎరువులు రాక ఎక్కి ఎక్కి ఏడుస్తున్నాం**

**అందరి కడుపు నింపే రైతే ఉపవాసంతో ఎరువుల కోసం పస్తులు ఉండాల్సిన పరిస్థితి..**





**వరంగల్ జిల్లా (సంగెం)జై భీమ్ న్యూస్**

సంగెం మండలం గవిచర్ల గ్రామం గుండా వెళ్తున్న మాజీ మంత్రివర్యులు దయాకర్ వారి వాహనాన్ని ఆపి అక్కడ ఉన్న రైతులు తమ యొక్క గోడును వెళ్ళబోసుకోగా రైతుల గోడు విని అక్కడే ఉన్నా ఎరువుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, ఈ అసమర్థ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాల్సిందిగా ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## సర్వీస్ ట్యాక్స్‌పై వెనక్కి తగ్గని కెనడా

వాషింగ్టన్,జూన్28(జై భీమ్ న్యూస్): కెనడా విధిస్తున్న డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈ డిజిటల్ సర్వీస్ ట్యాక్స్‌పై కెనడా వెనక్కి తగ్గకపోవడంతో ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో సంచలన ప్రకటన చేశారు. 'కెనడాతో అన్ని రకాల వాణిజ్య చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నాం' అని ప్రకటించారు. కెనడలో డిజిటల్ సేవల పన్ను గతేడాది అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కంపెనీలు మాత్రం ఈ ఏడాది జూన్ 30 నుంచి పన్ను చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. ఈ చట్టం ప్రకారం.. కెనడాలో ఆన్‌లైన్ ద్వారా గణనీయమైన ఆదాయం అర్జించే పెద్ద డిజిటల్ కంపెనీలు తమ ఆదాయంపై 3 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ సేవలు, ఆన్‌లైన్ ప్రకటనలు, సోషల్ మీడియా సేవలు, వినియోగదారుల డేటా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఈ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ విధానం యూఎస్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన పెద్ద పెద్ద టెక్ కంపెనీలు, ఇ-కామర్స్ ఎ÷-లాట్‌ఫామ్‌లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. దీంతో అధ్యక్షుడు దీనిపై ప్రధానంగా దృష్టి సాధించారు. జూన్ 30 నుంచి ఈ కొత్త పన్నుల విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అన్నపూర్ణా క్యాంటీన్ పేర్లు మార్పు తగదు: కెటిఆర్

**హైదరాబాద్,జూన్28(జై భీమ్ న్యూస్):**

జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నారు. ఇందిర క్యాంటిన్లుగా పేరు మార్చి.. రూ.5కే భోజనం, అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.






# విజ్జూ..నిన్ని గర్వపడేలా చేస్తా

### మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్

విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్‌ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయొలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.




### హరిహరవీరమల్లు ఆలస్యం..

# అభిమానుల్లో అసహనం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతో చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ట్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.

## తమ్ముడు చిత్రానికి ఎ సర్టిఫికెట్

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.



## డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.